# టీజీసీజీటీఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా రామరాజు, మల్లికార్జున్



జిల్లా అధ్యక్షుడు రామరాజు



పెబ్బేటి మల్లికార్జున్, జిల్లా కార్యదర్శి

నాగర్‌కర్నూల్ టౌన్ : నాగర్‌కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల లెక్చరర్లకు సంబంధించిన తెలంగాణ గవర్నమెంట్ కాలేజీల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్‌కు జిల్లా బాడి ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా వచ్చిన రమేష్ పర్యవేక్షణలో కమిటి ఎన్నికలు నిర్వహించారు. . జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల యూనిట్ బాడీ సభ్యులు పాల్గొని ఓటును వినియోగించుకున్నారు. ఎన్నికల్లో కొల్లాపూర్ కళాశాల ప్రిన్సిపాల్ రామరాజు జిల్లా అధ్యక్షుడిగా, కార్యదర్శిగా నాగర్‌కర్నూల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెబ్బేటి మల్లికార్జున్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారికి అన్నిన కళాశాలల లెక్చరర్స్ అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల బలోపేతానికి కృషి



రామరాజు యాదవ్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

**కొల్లాపూరు, న్యూస్‌టుడే** : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల బలోపేతానికి కృషి చేస్తానని తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్(టీజీసీజీటీఏ) నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఇటిక్యాల రామరాజు యాదవ్ పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన రామరాజు యాదవ్‌ను మంగళవారం కొల్లాపూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ మదన్‌మోహన్, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామరాజుయాదవ్ మాట్లాడారు. 2016లో పదోన్నతి పొందిన సహాయ అధ్యాపకుల పిట్‌మెంట్, కళాశాలలో పెరిగిన పనిదినాల సమస్య, నాన్ ఒకేషన్ డిపార్ట్‌మెంట్‌తో సంపాదిత సెలవులు, జూనియర్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీజీసీజీటీఏ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా రామరాజుయాదవ్



కొల్లాపూర్: తెలంగాణ గవర్నమెంట్ కాలేజీల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీ జీటీఏ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ ఎన్నికయ్యారు. సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కౌన్సిల్ సభ్యుడిగా రామరాజుయాదవ్ విజయం సాధించారు. ఇటీవలనే ఆయన నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రామరాజుయాదవ్ ఎన్నిక పట్ల కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో పాటు పలువురు హర్షం ప్రకటించారు.

# టీజీసీజీటీఏ రాష్ట్ర కార్యవర్గసభ్యుడి ఎన్నిక

కొల్లాపూర్, నమస్తేతెలంగాణ: టీజీసీజీటీఏ రాష్ట్ర కార్యవర్గసభ్యుడిగా కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, నాగర్‌కర్నూల్ జిల్లా నూతన అధ్యక్షుడైన ఇటిక్యాల రామరాజుయాదవ్ ఎన్నికైయ్యారు. తెలంగాణలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల లెక్చరర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల నాయకత్వంలో నూతనంగా ఏర్పడిన తెలంగాణ గవర్నమెంట్ కాలేజీల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి ఎన్నికలు ఆదివారం హైదరాబాద్‌లో ఏవీ కళాశాల ఆడిటోరియంలో ఎన్నికల అధికారులు విద్యాధర్, శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డిల సమక్షంలో రాష్ట్ర కమిటీ ఎన్నికైయింది. ఈ ఎన్నికల్లో రాష్ట్రం నలుమూలల నుంచి 323 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

^

Filters

# డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం

**కొల్లాపూర్:** ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీజీటీఏ) జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్‌ను మంగళవారం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సన్మానించారు. ఈసందర్భంగా రామరాజుయాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల బలోపేతం కోసం తనవంతు కృషిచేస్తానన్నారు. డిగ్రీ కళాశాలల్లో పనిచేసే అధ్యాపకుల సంక్షేమానికి పాటుపడతామన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మధన్‌మోహన్, అధ్యాపకులు



**ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు**

రమేష్ ,మద్దిలేటి, కురుమయ్య, సహదేవుడు, జగన్నాథం, వసుంధర పాల్గొన్నారు.